REGD. NO. A. 40 | విడి ప్రతి 0-3-0 | 11-4-58 శుక్రవారం

# జమీన్ రైతు

సంపుటి 30 ‡ మేనేజింగు ఎడిటరు : నెల్లూరు వెంకట్రామానాయుడు :: సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ‡ సంచిక 15

# వ్యతిరేకులను సంస్థనుండి బహిష్కరిస్తారా?

## ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారి ధోరణి విపరీతంగా వున్నది

## రాష్ట్రకాంగ్రెస్ అధ్యక్షత విషయంలో స్వపక్షంలోనే విభేదం?

—o—

## గోపాలరెడ్డిగారిస్థానం భర్తీ చేసేదిలేదట

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షతకు మంత్రులలో ఎవరూ వుండరని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారు స్పష్టంగా చెప్పివేశారు. అంటే సంజీవయ్యగారి ప్రసక్తి గాని, బ్రహ్మానందరెడ్డిగారి అభ్యర్థిత్వంగాని లేదనేది తేలిపోయింది.

ఇక ఎవరు అనే ప్రశ్నకు నాలుగైదు రోజులలోగా సమాధానం తేలిపోగలదని గూడా ముఖ్యమంత్రిగారన్నారు.

సత్యనారాయణరాజుగారు రాజీనామా యివ్వడం - సంజీవరెడ్డి అంతరంగికులకే ఆశ్చర్యాన్ని కల్గించింది. ఏ. సి. సుబ్బారెడ్డిగారి పోటీవారికి గూడా యిప్పుడు రాజీనామా యిస్తారనేది తెలియదు. అంటే వారి రాజీనామా అంత ఆకస్మాత్తుగా జరిగిందన్నమాట. రాజీనామా ఎంత ఆకస్మాత్తుగా జరిగిందో, క్రొత్త అధ్యక్ష, కార్యవర్గ ఎన్నికలేదీ నిర్ణయం గూడా అట్లానే జరిగిందట. కనీసం తేదీ యైనా తమకు తెలిసి జరిగివుండవలసిందని కొందరు నాయకులు భావించారు. 'తేది మార్పుకు అవకాశముంటుంది' అని గూడా వారు అభిప్రాయపడ్డారు.

యింతకూ అధ్యక్షుడయ్యే మంత్రేతరుడెవరు? చెన్నారెడ్డిగారితో జరుగుతున్న సంప్రతింపులు యింకా పూర్తికాలేదు. అవి సఫలమౌతవో, విఫలమౌతవో గూడా తెలియడం లేదు. సంజీవరెడ్డిగారిని పత్రికలవారు యీ విషయం ప్రశ్నిస్తే ఏదో కుప్పవేదాంతం వల్లించారు. సంజీవరెడ్డి, చెన్నారెడ్డిమధ్య జరుగుతున్న సంప్రతింపులు విజయవంతమై వాటి ఫలితం ఏ రూపంలో వుంటుందో చూడనిదే రాష్ట్రకాంగ్రెసు అధ్యక్షులెవరు అనేది చెప్పలేము. సంప్రతింపులు సఫలమైనప్పుడు అధ్యక్షతను చెన్నారెడ్డివర్గానికి యిస్తారా అనేది గూడా గమనించవలసి వున్నది.

ఇక సుబ్బారెడ్డిగారుమాత్రం యీ దఫా ఏదో ఒకటి తేల్చుకోవాలనే హైదరాబాదు పోయినట్లుంది. అధ్యక్షతను కోరుతారని, యివ్వని పరిస్థితుల్లో తిరుగుబాటుకు సిద్ధపడవచ్చునని రాజకీయజ్ఞుల వూహ. ముఖ్యమంత్రితో సంధానానికి రాభోలు శ్రీ పెల్లేటి గోపాలకృష్ణారెడ్డిగారినిగూడా వెంటబెట్టుకొని పోయినట్లుంది.

సంజీవరెడ్డిగారి దృష్టిలో కాళహస్తి బలరామరెడ్డిగారున్నారంటారు. ఇలాంటి వారికి అధ్యక్షత యిస్తేగాని, సంస్థకు పుణ్యలోకప్రాప్తి కలుగదు!

అభ్యర్థి ఎవరైంది ఆంధ్రకాంగ్రెస్ కార్యవర్గం యీ రోజు చర్చించి, ఒక అభిప్రాయానికి రావచ్చు.

*

## బహిష్కరిస్తారా?

రాజ్యసభ ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థులకు వ్యతిరేకంగా చేసినవారిని ప్రస్తావించి, క్రమశిక్షణచర్య తీసుకోమని బల్వంతరాయ్ మెహతా సిఫారసు చేసినది లేనిది తనకు తెలియదంటూ, వ్యతిరేకంగా చేసినవారిలో కొందరైనా క్షమాపణ చెప్పుకొని వుండవలసిందని వెలిబుచ్చుతూ యిట్లా అన్నారు — "...కొంతమంది వున్నారు. వారితో వ్యవహారం జరపడం సాధ్యంకాని సంగతి. వారు బయటకు వెళ్ళితేనే బాగుంటుంది".

ఈ 'కొందరు' ఎవరు?. సంజీవరెడ్డిగారి దృష్టిలోని యీ 'కొందరు' చెన్నారెడ్డి - అచ్యున్న వర్గీయులని మా వూహ. వీరి నెవిధముగానైనా సంస్థనుండి బహిష్కరించి, తాను ఏకచ్ఛత్రాధిపత్యంగా ఏలాలనేది సంజీవరెడ్డిగారి అభిప్రాయం. ముఖ్యమంత్రిలో నిరంకుశత్వ పోకడలు యెట్లా పరవళ్ళు తొక్కుతుండేది తెలుసుకొనుటకు యీ ఒక్క ప్రకటన చాలు. కాని వ్యతిరేకవర్గంవారు సంస్థనుండి బయటికిపోతే, యీనాడు కాకపోయినా రేపైనా తానూ యింటికి పోవలసివస్తుందనేది వీరికి తెలిసినట్లు లేదు. ఇలాంటి బాధ్యతారహిత ప్రకటనలు చేయడం సంజీవరెడ్డివంటి జవాబుదారీగల వ్యక్తికి తగదు.

*

## విస్తరణలేదు

గోపాలరెడ్డిగారి స్థానంలో మరొకరిని నియమించడం జరగదని, అసలు మంత్రివర్గ విస్తరణలేదని, కౌన్సిల్ ఎన్నికలు జరిగితే ఆ సభకు నాయకుడు కావాల కాబట్టి, తెలంగాణావారి నొకరిని మంత్రివర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి చెప్పారు. అంటే సుబ్బారెడ్డి పగ్గిరాల ప్రసక్తి లేదన్నమాట. అంతేగాదు, మంత్రివర్గంలో చెన్నారెడ్డి వర్గానికి స్థానం కల్పించవలసిందిగా ధేబర్ సూచనచేశారని వినిపించింది. ప్రస్తుతం సంజీవరెడ్డిగారి ప్రకటననుబట్టి ధేబర్ సూచన చేయడమైనా యదార్థం కాకుండా వుండాలని, లేక ఎప్పటివలె వారి సూచనను పెడచెవిని పెట్టియైనా వుండాలని మనం వూహించుకోవలసి వుంటుంది. కాంగ్రెస్ శాసనసభ్యుల వూగిసలాట మనస్తత్వాన్ని గమనించిన ముఖ్యమంత్రి, వారి బలహీనతను చక్కగానే వినియోగించుకుంటున్నారు.

*

## భూసంస్కరణలు

రాబోవు బిల్లులోని స్వయంగా వ్యవసాయం చేయని భూములను తీసుకునే పరిధి సడలింపబడుతుందని సంజీవరెడ్డిగారు చెప్పారు. గరిష్ఠపరిమితి రూ. 5400/- ఆదాయంగా వుంటుందని, అంతకంటె తగ్గించడం అన్యాయమని, పార్టీలో కొందరు సభ్యులు 12 వేలకు పెంచమని కోరినట్లు గూడా ముఖ్యమంత్రిగారు వెల్లడించారు.

సీలింగు విషయం ఎట్లున్నా, స్వయంగా సాగుచేయని రైతుల విషయంలో కొంత సౌకర్యం కల్గించడం అవసరం. స్వతంత్ర జీవనానికి సరిపోని భూవసతిగలిగి, వేరేచోట వుద్యోగం చేసుకుంటూ, రెండు ఆదాయాలతో బ్రతుకు వెళ్ళదోసుకునేవారికి, ఆ భూమిగూడా లేకుండా చేయడం అన్యాయమే అవుతుంది. అలాంటివారికి గూడా న్యాయమైన పరిమితి నిర్ణయించి, ఆ పరిమితికి

—తరువాయి 12 వ పేజీలో

జమీన్ రైతు

చందా పెంచబడినది

కాగితంధర రెండింతలైనది - అంతేనా దినదినమూ పెరుగుచునే వున్నది. ఇదిగాక యితర పరికరములు - దైనందిన నిర్వహణఖర్చులు హెచ్చినవి. ఈ పరిస్థితుల్లో, యీ చందాకు, "జమీన్‌రైతు"ను యీ రూపంలో తీసుకరావడం దుస్సాధ్యమవుతున్నది. కావున ఏప్రెల్ 1-వ తేదినుండి పత్రికచందాను

రూ 6-8-0 ల నుండి **రూ 10-0-0 లకు**

విడి ప్రతి 0-2-0 ల నుండి **0-3-0 లకు**

పెంచాము. చందాదారులు - పాఠకులు యీ మార్పును గమనించి, యథావిధి ఆదరించవలసిందిగా కోరుతున్నాము.

—నెల్లూరు వెంకట్రామానాయుడు,
మేనేజింగ్ ఎడిటరు.




## ● షెడ్యూల్ దాఖలా బాకీ అయిపోతే యిక పాటవపరీక్ష లుండవేమో!

## ● ఆందోళనలో ప్రథమసోపానం పరీక్షలు ఆపించడం-తర్వాత వాటిని ధ్వంసం చేయించడం!

## ● కాశ్మీరును సంరక్షించుకోడమే కర్తవ్యం!

అటం బాంబుల హైడ్రోజన్ బాంబుల పాటవమును పరీక్షించే ప్రయత్నాలను ఇక విరమిస్తే బాగుంటుందని అమెరికావారనుకున్నారు. కాని, వారు దానిని ప్రకటించేలోపల, రష్యావారు దానినిగూర్చి అనుకోవడం, ప్రకటించడం రెండూ ఏకదమ్ జరిగిపోయింది.

ఐతే, ఈ విషయం ప్రకటించినంత సులభం కాదు. పైకి ఏమీ లేదని చెబుతూనే, రహస్యంగా పరీక్షలు చేయగల మార్గాలు కొన్ని లేకపోలేదట. కాని ఎంత రహస్యంగా జరిగినా దొంగతనం, రంకుతనంవలె అవి దాగవు.

ఇప్పుడు కావలసినది ఏమనగా అటం బాంబులు, హైడ్రోజన్ బాంబులుగలవారంతా కలిసి, పరస్పరం తనిఖీచేసుకునేందుకు వీలైనంత నిర్దోషంగావుండే ఒక పథకానికి ఒడంబడవలెను. అంతకంటె యిందులో చేయవలసిందేమీ లేదు.

ఉభయపక్షాలవద్ద ఒకరొకరు ధ్వంసం చేయగల శక్తి సమకూడివున్నది. ఈ పరీక్షలు ఆపినంతమాత్రాన భయం లేదు.

ఈ పరీక్షలు ఆగితే ఇక జపాన్ బ్రతుకుతుంది. లేకుంటే ఇటు వీరు, అటువారు చేసే పరీక్షల ప్రభావంచేత జపాన్‌లో ఆహారం విషతుల్యమై పోయింది. అందువల్లనే ఈ పరీక్షల ఆపుదలకోసం జపాన్‌వారు చాలకాలం క్రితమే అగ్రరాజ్యాలను రెంటినీ బ్రతిమలాడుకుని పరీక్షలు ఆపివేయమని చెప్పినారు. కాని, తమ షెడ్యూల్ దాఖలా ప్రకారం యింకా కొన్ని పరీక్షలు బాకీవుండెను గనుక, వీరిమీద నెపంతో వారు, వారిమీద నెపంతో వీరు పరీక్షలను మానలేదు. ప్రస్తుతం అమెరికా సంకోచంకూడా తమ షెడ్యూల్ దాఖలా బాకీకి సంబంధించే వుంటుంది. బాకీవుండే నాలుగు ఐపోయినతర్వాత యిక పరీక్షలుండవని ప్రకటిస్తే సరిపోతుంది.

ఏమైనా, రహస్యంగా పరీక్షలు జరగకుండా తనిఖీపద్ధతి ఒకటి నిర్ణయం కావలసివున్నది.

* * *

ఇదిట్లా వుండగా, అసలీ హైడ్రోజన్ బాంబులు వద్దేవద్దని ఆంగ్లసీమలో బ్రహ్మాండమైన సత్యాగ్రహం జరుగుతున్నది. చంటిబిడ్డలను వెంటనిడుకొని తల్లులు తరలి వెళ్లినారు. ఆ బాంబులు చేసేచోటికిపోయి అక్కడ పికెటింగ్ చేసి, యిట్టి బాంబులవల్ల దేశానికి అపకారమేగాని ఉపకారం ఏమీ లేదని అంతా కలిసి తీర్మానం చేస్తారు. ఈ సత్యాగ్రహ ఉద్యమ నాయకులలో విఖ్యాతిగన్న తత్వవేత్త బెర్ట్రాండ్ రస్సెల్, పేరెన్నికగన్న రచయిత జె. బి. ప్రీస్ట్లీ.

రాజకీయపక్షాలు, వాటినినడిపే మహానాయకులు దివాలా తీయగా, రచయితలు తత్వవేత్తలు ప్రజానాయకులై ముందుకురుకుతున్నారు. ఆంగ్లసీమలో అనూరిన్ బీవాన్ వంటి వామపక్షీయుడుకూడా హైడ్రోజన్ బాంబుకు లొంగిపోయిన తర్వాత ప్రజలకు దిక్కెవరు? రస్సెల్, ప్రీస్ట్లీ, నాడు జపానుకు సత్యాగ్రహం నిమిత్తం ప్రయాణం కాగా వంచించబడిన మనమిత్రుడు హెరాల్డ్ స్టీల్ వంటి వారికే ప్రజలకు శరణ్యం.

ఈ హైడ్రోజన్ బాంబుల వద్దనే ఉద్యమం యిక పశ్చిమ జర్మనీలో వ్యాపించవచ్చును. అక్కడి ప్రభుత్వం అణుశక్తియుతమైన ఆయుధాలను పొందడానికి పార్లమెంటులో స్వల్ప మెజారిటీతో ఆమోదాన్ని సంగ్రహించినప్పటికీ జనంలో ఈ ఆయుధాలపై క్రోధం చాలావున్నది.

ఆంగ్లసీమ, జర్మనీ, జపాన్ దేశాలలో ఆరంభమయ్యే ఉద్యమం అమెరికాలోకూడా ప్రవేశించవచ్చును. రష్యాలో—మిగిలిన అరుణ ప్రపంచంలో ప్రజాభిప్రాయమున్నది ప్రభుత్వాభిప్రాయమున్నది వేర్వేరుగా లేవుగనుక ప్రభుత్వాభిప్రాయమే గణించదగినది. ఇతర రక్షా లోకంలో అణుశక్తియుతమైన ఆయుధాలు పనికిరావనే నినాదం బలంగా లేచిన తర్వాత, ఈ ప్రభుత్వాలుకూడా లొంగిరాక తప్పదు.

అందువల్ల ఆందోళనలో ప్రథమసోపానం అటంబాంబుల, హైడ్రోజన్‌బాంబుల పరీక్షలు ఆపించడం. ద్వితీయసోపానం అసలీ బాంబులే పనికిరావని చెప్పి వాటిని ధ్వంసం చేయించడం.

ఇప్పుడు యింతకంటె వేరేమార్గం లేదు. నేడు శాంతిబోధకులైన బుద్ధుడు, గాంధివంటి మహానుభావుల వాక్యములను వల్లెవేయనక్కరలేదు. ఈ మహామారణాస్త్రములకే 'శాంతిచే బ్రతికుండి లేక మాచే చావండి' అని ఘోషిస్తున్నవి.

* * *

గ్రహం తీర్పు విచిత్రమైన తునితగవుగా

—కొరవ 10-వ పేజీలో

# పాముల కాల్వ

## ఏనిమిదివేల ఎకరాలకు పారుదలసౌకర్యంకల్గించే ముఖ్యమైన స్కీము

## 40 వేలు మంజూరైనదట

సూళ్లూరుపేట తాలూకాలో పాముల కాలువ ముఖ్యమైన నీటివనరులలో యొకటి. ఈ కాలువకు ఆనకట్టకడితే, దాదాపు 10 గ్రామాలకు-1. చెంబ్లూరుపాడు, 2. చినమాంబట్టు, 3. పెదమాంబట్టు, 4. కాదలూరు, 5. పడమటికండ్రిగ, 6. చేనిగుంట, 7. గర్జగుంట, 8. ఖాసింఖాన్, 9. అక్కంపేట, 10. కొండూరు గ్రామాలకు పుష్కలంగా నీరుసరఫరా అయి రెండు పంటలు పండగలవు. ఏడెనిమిదివేల ఎకరాలకు నీరు సరఫరా కాగలదు. 10 లేక 12 వేల ఖజానా పుష్కలముగా తిండికొరత తీరును.

వెంకటగిరి జమీందారుల పాలనలో సూళ్లూరుపేట తాలూకాలో కాదలూరు చెంబ్లూరుపాడు మాంబట్టు రైతులు, గూడలివారిపాలెంవద్ద పాములకాల్వకు స్వంత ఖర్చుతో ఆనకట్టకట్టి కొంతకొంత నీటిని తమ చెరువులకు పారించుకొంటుండేవారు. మన్నారు పోలూరు ఎస్టేట్ తహసిల్దారు ద్వారా, ఆనకట్ట కట్టుకొనేందుకు సహాయం చేయవలసినదిగా రైతులు వెంకటగిరి రాజాగారికి అర్జీలు పంపుకున్నా, ఏడెనిమిది నెలల తర్వాత రాజాగారు రు. 50 లేక రు. 100/-లు మంజూరు చేస్తుండేవారు.

### శ్రీ వెంకటనారాయణరెడ్డి కృషి

1947లో కాంగ్రెసు ప్రభుత్వము అధికారానికి వచ్చినప్పటినుండి ఆనాటి శాసనసభ్యులు శ్రీ ఐక్కపూడి వెంకటనారాయణరెడ్డి

—కొరవ 10-వ పేజీలో

# కోటపోలూరు, అన్నమేడులకు విద్యుచ్ఛక్తి సరఫరా

## మంత్రికి శ్రీ గోపాలకృష్ణారెడ్డిగారి నివేదిక

గూడూరు నియోజకవర్గ శాసనసభ్యుడు శ్రీ నెల్లటి గోపాలకృష్ణారెడ్డిగారు, మార్చి నెల 31 తేది యిరిగేషన్ విద్యుత్‌శాఖా మంత్రి శ్రీ కె. వి. నరసింగరావుగారిని హైదరాబాదులో కలుసుకొని, కోటపోలూరుకు విద్యుత్ సరఫరా చేయించవలసిందిగా కోరుతూ ఒక మెమొరాండం సమర్పించారు. అందులో శ్రీ గోపాలకృష్ణారెడ్డి గారిలా వివరించారు:


"నెల్లూరుజిల్లాలోని సూళ్ళూరుపేటకు రెండుమైళ్లలోగా కోటపోలూరు గ్రామము వున్నది. సూళ్లూరుపేటకు యింతకుముందే విద్యుత్ సరఫరావుంది. కోటపోలూరు గ్రామంలో 500 యిండ్లు కలవు. అనేకమంది వ్యవసాయదారులు, తమ నీటి సౌకర్యానికి బావులమీదనే ఆధారపడివున్నారు. కాబట్టి ఆ గ్రామానికి విద్యుత్ సరఫరా అత్యంతావసరము.

"ఆ గ్రామానికి విద్యుత్ సరఫరా విస్తరింపచేయవలసినదిగా అనేకసార్లు విద్యుత్ శాఖాధికారులకు విజ్ఞప్తిచేసివున్నాను. కాని అందునుగురించి యిప్పటివరకు ఏచర్య తీసుకోబడలేదు.

"ఇటీవల వరదల భీభత్సంవల్ల ఆ ప్రాంత రైతులు చాల దెబ్బతినియున్నారు. వారికి విద్యుత్ సరఫరా అవసరమైవుంది. కాబట్టి కోటపోలూరు గ్రామానికి విద్యుత్ సరఫరా గురించి తక్షణం ఏర్పాటు చేయించవలసిందిగా కోరుతున్నాను."

—కొరవ 12 వ పేజీలో


## దొంగతనము - అగ్నిప్రమాదముల నుండి



మీ అమూల్యమైన ఆభరణములు, కాగితములు మున్నగునవి కాపాడుకొనుటకు 30 సంవత్సరముల నుండి ఆంధ్రదేశమునందు ప్రఖ్యాతి గాంచిన 'లల్లూరాం' యినుపపెట్టెలు ఉత్తమమైన సాధనము.

*

సందర్శించండి:-

## లల్లూరాం అండ్ కో.,

హెడ్డాఫీసు: 9/236, [illegible], విజయవాడ-1.

బ్రాంచి: 2/150, బ్రాడ్‌వే మద్రాసు-1.

నెల్లూరులో ఏజంట్లు కావాలి.

# ★ నెల్లూరు పల్లెల్లో ★

విహార్యకుడు

## పంచాయితీ ఎన్నిక

## బలాబలాలు

## శివారెడ్డి సన్మాననిధి

28-3-58 వరకు వచ్చిన రూ 7248 లు

ఈ వారంలో —

| | | |
|---|---|---|
| యంగమూరు బ్రదర్సు | | 150 |
| శ్రీ వల్లెల బలరామిరెడ్డి, | } | 116 |
| కవ్వారెడ్డి పోలయ్య | | |
| శ్రీ కొండపూడి వెంకరెడ్డి | | 100 |

మొత్తం రు. 7614

పై వారలందరికి మా కృతజ్ఞత.

—కమిటీ

## కోదండరామరెడ్డిగారు ముఖం తప్పించారు!

## ఇప్పటికే మించిపోలేదు

## కాంగ్రెసువారి సంకటస్థితి

## సీతారామ మైకామైకా

## శ్రీ జొన్నలగడ్డ రామారావు



## కౌన్సిల్ ఎన్నికలు పట్టభద్రుల స్థానం

## దోమల బాధ

## కలెక్టరు కుమార్తె పెండ్లి

## రామచంద్రారెడ్డి ప్రకటన

## కొడవలూరు ప్రెసిడెంటు తొలగింపు

## బాలాజీయాత్రా స్పెషలు

## వావిళ్ల రాజకీయ బాధితుల భూముల స్వాధీనం

## బజారు ధరలు

| | | |
|---|---|---|
| పాత మొలగొలుకులు పుట్టి 1.కి | | 312.0.0 |
| క్రొత్త వి | ,, | 282.0.0 |
| పాత జి. బి. | ,, | 315.0.0 |
| క్రొత్త జి. బి. | ,, | 300.0.0 |
| రాగులు | ,, | 300.0.0 |
| జొన్నలు | ,, | 400.0.0 |
| పాతబియ్యం | 60 శేర్లకట్ట | 44.0.0 |
| శనగలు | తూము 1.కి | 17.8.0 |
| పిల్లిపెసర్లు | ,, | 12.0.0 |
| పచ్చ పెసలు | ,, | 25.0.0 |
| మినుములు | ,, | 32.0.0 |
| మిర్చి | వీశ 1.కి | 2.8.0 |

## సవరణలు

## బుచ్చి తిరునాళ్ల

## ఆఫీస్‌బాయ్ కావలెను

—మేనేజరు, జమీన్‌రైతు.

—నెల్లూరు వెంకట్రామానాయుడు

## మశూచికి అద్భుత చికిత్స కాకరాకుపసరు

## కలరా-మశూచి


## నెల్లూరు ఫైనాన్సు కార్పొరేషన్

304, ట్రంకురోడ్డు

— నెల్లూరు —

బస్సులు - కారులు - ఇతర యంత్ర సామగ్రికి హైర్‌పర్చేజ్ పద్ధతిపైన డబ్బు ఇవ్వబడును.

